దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, మార్చి 11: అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి ద్వారా 2023-24 విద్యాసంవత్సరానికి గానూ విదేశీ విశ్వ విద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి డా ఏ వినోద్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో (Epass website (www.telangana.epass.cgg.gov.in) దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మహిళల రక్షణకే షీ టీం

ఎల్లారెడ్డిపేట, మార్చి 11: మహిళల రక్షణకు షీ టీం ఎనలేని కృషిని చేస్తున్నదని ఏఎస్ఐ ప్రమీల తెలిపారు. సోమవారం బొప్పాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వేధింపులకు గురైనప్పుడు షీ టీమ్‌కు సమాచారం ఇవ్వాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మహిళలు, యువతులు, బాలికలు సోషల్ మీడియా వినియోగంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇక్కడ హెచ్ఎం మధుమాలతి, ఉపాధ్యాయులు రేవతి, మాలతి, తదితరులు ఉన్నారు.

మనోహర్‌రెడ్డి పరామర్శ

వేములవాడ రూరల్, మార్చి 11: వేములవాడ రూరల్ మండలం వట్టంలలో గుడి భద్రారెడ్డి, లింగంపల్లిలో సామ లచ్చిరెడ్డి ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు మంద శ్రీనివాస్ గౌడ్, సామ తిరుపతిరెడ్డి, అబ్బగోని రవి, నేదూరి శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, శంకర్, రత్నాకర్‌రెడ్డి, శ్రీనాథ్, వేణు, కనకారెడ్డి, నర్సింహారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, GADDAM RANJITHA, R/o. 5-51/B, Shatrajpally, Vemulawada, Rajanna Sircilla, TS, Have changed my name as KALLEM RANJITHA, W/o. KALLEM THIRUPATHI REDDY NT-328086

★I, Tadaka Shylaja S/o. Laxman R/o. H.No. 2-3-30, Ashok Nagar, Sircilla TS have changed my name as Mora Shailaja W/o. Mora Srihari NT-328086

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కర్షకుడి కడుపు 'మంట'

నీళ్లు లేక ఎండిన వరికి నిప్పు

- పెద్దలింగాపూర్‌లో పంటలు వదిలేస్తున్న రైతులు
- నెర్రెలు బారిన నేలను చూసి కన్నీళ్లు
- కాంగ్రెస్ సర్కారుపై ఆగ్రహం
- నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్

నీళ్లు లేక ఎండిపోయిన వరి చేనును తగులబెడుతున్న ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామ రైతులు

కర్షకుడి గుండె చెరువైంది. ఆరుగాలం కష్టించి వేసిన పంట చేతికొచ్చే దశలో ఎండిపోవడంతో కంట కన్నీరు కారుతున్నది. పదేండ్లుగా పుష్కలమైన జలాలతో పుట్లకొద్ది వడ్లు పండించిన భూములు నెర్రెలు బారి, పైరు మాడిపోతుండడంతో రైతాంగం బిక్క మొకం వేస్తున్నది. ఇక నీరు రాదని, ఎవరూ పట్టించుకోరని తెలుసుకొని కడుపు మండి పంటకు నిప్పుపెట్టుకుంటున్నది. సోమవారం ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లో ముగ్గురు రైతులు ఎండిన వరిని తగులబెట్టడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. ఇది మా ముగ్గురి బాధ కాదని, జిల్లా వ్యాప్తంగా పరిస్థితి ఇలాగే ఉందని, పంటలన్నీ ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు. నెత్తినోరు మొత్తుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించలేదని, కాళేశ్వర జలాలను విడుదల చేయకపోవడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

– రాజన్న సిరిసిల్ల, మార్చి 11 (నమస్తే తెలంగాణ)/ఇల్లంతకుంట

రైతాంగం కడుపు మండింది. చేతికొచ్చిన పంట ఎండి పోవడంతో కన్నీరుపెడుతున్నది. సోమవారం ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో పలువురు రైతుల నీరందక ఎండిపోయిన పైరుకు నిప్పుపెట్టారు. కాంగ్రెస్ సర్కారు చేతకానితనం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని వాపోయారు. వివరాల్లోకి వెళితే.. పెద్దలింగాపూర్ ఈ యాసంగిలో వందలాది ఎకరాల్లో వరి వేశారు. ఇక్కడి పంటలకు అన్నపూర్ణ రిజర్వాయర్ జలాలే ఆధారం. గత సర్కారు కొన్నేళ్లుగా ప్రతి యాసంగిలో మధ్యమానేరు నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్‌కు నీటిని సరఫరా చేసి కాలువల ద్వారా అందించడంతో ఏబాధా లేకుండా వ్యవసాయం చేసుకున్నారు. ఈ యేడు ఎప్పటిలాగే మధ్యమానేరు జలాలు వస్తాయని నమ్మకంతో పంటలు సాగు చేసుకున్నారు. అయితే కాంగ్రెస్ సర్కారు జలాలు విడుదల చేయకపోవడంతో కొద్దిరోజులుగా ఆందోళన చెందుతున్నారు. చేతికందిన పంటలు ఎండిపోతున్నాయని, వెంటనే నీరందించాలని ప్రభుత్వ పెద్దలను, అధికారులను విన్నవిస్తూ వస్తున్నారు. కొద్దిరోజుల క్రితమే మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సైతం వచ్చి సిరికొండ, పెద్దలింగాపూర్ తదితర గ్రామాల్లో ఎండుతున్న పంటలను పరిశీలించారు. వెంటనే మధ్యమానేరు నుంచి నీరందించాలని డిమాండ్ చేశారు. ఎండుతున్న పంటలు చూసి రైతులు కూడా ధర్నా చేశారు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. నీళ్లు రాలేదు.

నీళ్లు లేక పంటకు నిప్పు..

పంటలు ఎండిపోతున్నాయని, నీరందించాలని వేడుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో రైతులు కలత చెందారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు అమ్ముల మహేశ్ రెండెకరాలు, అర్కాల మల్లేశం మూడెకరాలు, సలేంద్రి పర్శరాములు మూడెకరాల పంటకు నిప్పు పెట్టి కాలబెట్టుకున్నారు. ఇది ఒక మహేశ్, పర్శరాముల బాధలు కాదు జిల్లా వ్యాప్తంగా 13 మండలాల్లో కరువు తీవ్రంగా ఉందని స్థానిక రైతులు అంటున్నారు. గత యాసంగిలో కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వర జలాలు ఇవ్వడంతో చెక్‌డ్యాంలు, చెరువులు నింపుకొని సంతోషంగా ఎవుసం చేసుకున్నామని, కానీ కాంగ్రెస్ సర్కారు తీరుతో తమ బతుకులు బుగ్గిపాలయ్యాయని వాపోయారు.

₹30వేలు పరిహారం ఇవ్వాలి

కేసీఆర్ సర్కారు ఉన్నప్పుడు మాకు ఏ బాధా లేదు. నట్టెండల కూడా పుష్కలమైన నీళ్లతో ఎవుసం చేసుకున్నం. అట్లనే ఈ సారి అత్తయని ఆశించి మా ఊరు పెద్దలింగాపూర్‌లో నాకున్న మూడెకరాల భూమిలో వరి వేసిన. మాకు అన్నపూర్ణ జలాశయమే ఆధారం. మా పంటలకు నీరందించాలని రెండు నెలల సంది అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రాలు ఇచ్చినం. ధర్నాలు చేసినం. ఎవరు పట్టించుకోలేదు. ఉన్న మూడెకరాల వరి ఎండిపోయింది. గొర్రెలు మేస్తున్నయి. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే మేం నష్టపోయాం. ఎకరానికి ₹30వేలు పరిహారం అందించాలి.

– దండవేని రజినీకాంత్, రైతు, పెద్దలింగాపూర్ (ఇల్లంతకుంట)

బావిల నీళ్లు ఒడువక ముందే ఒర్రె పారించేది..

మాది పెద్దలింగాపూర్. నాకున్న మూడెకరాల్లో వరి పెట్టిన. నీళ్లు లేక మొత్తం ఎండిపాయె. ఎనిమిదేండ్ల సంది ఏనాడు నీళ్లే కరువుచూడలే. ఇక్కడ మా బాయిలల్ల నీళ్లు కొద్దిగా తక్కువ కాంగనే అంతగిరి ప్రాజెక్టు గేట్లు తెరుస్తుండె. నీళ్లు ఒర్రెలల్ల వడి అనంతారం చెరువులకు వత్తుండె. ఒర్రెల నీరు పారితే నా బాయి గంగలెక్క ఉంటుండె. ప్రాజెక్టుల నీళ్లు లేక ఒర్రె ఎండిపాయె. నా బావి ఎడారాయె. పొలం పారే దిక్కు లేక గొర్రెలు మేపుతున్న.

– అరుకాల మల్లేశం, రైతు, పెద్దలింగాపూర్

ఎమ్మెల్యే మా గోస ఇనలే..

మా పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్నాయని చెప్పినా ఎమ్మెల్యే కవ్వంపల్లి పట్టించుకోలే. మా గోస ఇనలే. అన్నపూర్ణ ప్రాజెక్టుల నీళ్లు లేక మా పొలాలు ఎండిపోవట్టి నెల రోజులైతంది. ఇప్పటికీ ఇటువైపు రానేలేదు. కాంగ్రెస్ నేతలకు చెప్పినా చప్పుడుచేత్తలేరు. ఇట్లయితే మొత్తం పంటలన్నీ ఎండుతయి. దయచూపి మధ్య మానేరు నుంచి నీరందించి మమ్ముల ఆదుకోవాలె. పంటలను కాపాడాలె. లేదంటే ఎండిన పంటకు ఎకరానికి ₹15 వేల పరిహారం ఇవ్వాలె.

– బెంద్రం తిరుపతిరెడ్డి, నాయకుడు

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్లు ఎన్ భీమ్యానాయక్, పూజారిగౌతమి

అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

- అదనపు కలెక్టర్లు ఎన్ భీమ్యానాయక్, పూజారిగౌతమి

కలెక్టరేట్, మార్చి 11: ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్లు ఎన్ భీమ్యానాయక్, పూజారి గౌతమి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో అర్జీలు స్వీకరించారు. మొత్తం 50 దరఖాస్తులను స్వీకరించారు. సత్వరమే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అలాగే కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని ప్రధాన ద్వారం వద్ద హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ప్రజావాణికి వచ్చే వృద్ధులు, దివ్యాంగులను వీల్‌చైర్‌లో కూర్చొబెట్టి వారు దరఖాస్తు చేసుకునేందుకు తోడ్పాటునందిస్తున్నారు. నడవలేని వారికి మాన్యువల్ ట్రైసైకిల్స్, చెవిటివారికి వినికిడి యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్, జడ్పీసీఈవో ఉమారాణి, డీఆర్డీవో శేషాద్రి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో ఫ్లాగ్‌మార్చ్

ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న కేంద్రసాయుధ బలగాలు

తెలంగాణ చౌక్, మార్చి 11: పార్లమెంట్ ఎన్నికలు సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసులు, కేంద్రసాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావులేకుండా ప్రజల్లో ఎన్నికలపై భద్రత, భరోసా కల్పించడానికే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిసారించి, కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఇక్కడ సీఐ రఘుపతి, సిబ్బంది ఉన్నారు.

తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలి

ముస్తాబాద్, మార్చి 11: అధికారులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎంపీపీ జనగామ శరత్‌రావు అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, వేసవికాలం ప్రారంభం కావడంతో గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. మిషన్ భగీరథ నీరు గ్రామాలకు వచ్చే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో జడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఎంపీడీవో భాస్కరశర్మ పాల్గొన్నారు.

మహిళా న్యాయవాదులకు ప్రత్యేక రూమ్

వేములవాడ, మార్చి 12: వేములవాడ న్యాయస్థానం భవనంలో మహిళా న్యాయవాదులకు ప్రత్యేక గదిని సోమవారం సబ్ కోర్టు న్యాయమూర్తి రవీందర్, జూనియర్ సివిల్‌కోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మాయులు ప్రారంభించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంట రాజు, ఏజీపీ గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి నక్క దివాకర్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల గౌడ్, పురుషోత్తం, కిశోర్‌రావు, పొత్తూరు అనిల్‌కుమార్, చర్ల ఆనంద్‌కుమార్, పర్లపెల్లి అంజయ్య, అవధూత రజినీకాంత్, కటకం జనార్దన్, సంపత్, మహిళా న్యాయవాదులు సంగీత, అన్నపూర్ణ, సుజాత, మమత, నయిమా నసీరా, లక్ష్మీప్రసన్న, సుప్రియ ఉన్నారు.

13న 'డబుల్' ఇండ్ల ప్రవేశాలు

ఇల్లంతకుంట, మార్చి11: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో పెద్దలింగాపూర్‌లో 40డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించగా, ఈ నెల 13న గృహప్రవేశాలు చేయనున్నట్లు ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులతో సమావేశమై, మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇండ్ల ప్రవేశాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక్కడ ఆర్ఐ షపీ, వీఆర్వో సింగిరెడ్డి, తదితరులు ఉన్నారు.

మరణించి.. నలుగురికి జీవం పోసి..

బోయినపల్లి, మార్చి 12 : ఉద్యోగంలో అంకితభావంతో పనిచేసి మరణంలోనూ నలుగురికి జీవం పోశాడు. విధి నిర్వహణలో భాగంగా ఈ నెల 2న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రోడ్డు ప్రమాదంలో గాయపడి దవాఖానలో బ్రెయిన్ డెడ్ కావడంతో కుటుంబ సభ్యులు అతని అవయవాలు దానం చేసి ఆదర్శంగా నిలిచారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం విలాసాగర్‌కు చెందిన గంగాధర అంజయ్య(50) ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా ఫింగర్ ప్రింట్స్ విభాగంలో సిరిసిల్లలో విధులు నిర్వహిస్తున్నాడు. అంజయ్యకు భార్య పద్మ, కూతుళ్లు ప్రియాంక, ప్రహర్ష ఉన్నారు. ప్రియాంక సివిల్స్ ప్రయత్నంలో ఉండగా, ప్రహర్ష ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లింది. అంజయ్య విధి నిర్వహణ కోసం ఈ నెల 2న బైక్‌పై సిరిసిల్ల వెళ్తుండగా వేములవాడ మండలం సంకెపల్లి వద్దకు చేరుకోగానే అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం కరీంనగర్ తరలించగా, అక్కి వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించారు. హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో పది రోజులు చికిత్స చేసినప్పటికీ బ్రెయిన్ డెడ్ కావడంతో వైద్యులు కుటుంబ సభ్యులకు విషయం తెలిపారు. అంజయ్య గతంలో కుటుంబీకులతో తన అవయవాలు దానం చేయాలని పలు సందర్భాల్లో చర్చించిన నేపథ్యంలో అంజయ్య అవయవాలు దానం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. వారి అంగీకారంతో వైద్యులు అంజయ్య గుండె, కిడ్నీలు, కళ్లు, లివర్, ఊపిరితిత్తులు సేకరించారు. ఆదివారం రాత్రి అంజయ్య మృతదేహాన్ని స్వగ్రామం విలాసాగర్ తీసుకరాగా, సోమవారం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. పెద్ద కూతురు ప్రియాంక అంజయ్య అంత్యక్రియలు నిర్వహించింది. ఏఆర్ డీఎస్పీ గంగాధర్, ఎస్ఐ శ్రీకాంత్ నివాళులర్పించగా అంత్యక్రియల్లో స్థానికులు కన్నీటి పర్యంతమయ్యారు.

అంజయ్య (ఫైల్)

'రంజాన్'కు సౌకర్యాలు కల్పించాలి

- అదనపు కలెక్టర్ ఎన్ భీమ్యానాయక్

కలెక్టరేట్, మార్చి 11: రంజాన్ సందర్భంగా జిల్లాలోని అన్ని మసీదులు, ఈద్గాల వద్ద సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఎన్ భీమ్యానాయక్ ఆదేశించారు. రంజాన్ మాసం సందర్భంగా కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో వివిధ శాఖల అధికారులు, మసీద్, ఈద్గా కమిటీలు, ముస్లిం నాయకులతో సోమవారం పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య పనులు చేయించాలని, తాగునీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. నమాజ్ చేసే సమయంలో విద్యుత్ సరఫరాలో కోతలు ఉండకూడదని సూచించారు. సమావేశంలో ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్, జిల్లా ఇన్‌చార్జి మైనార్టీ అధికారి రాధా బాయి, వేములవాడ డీఎస్పీ నాగేంద్రాచారి, డీసీఎస్‌వో జితేం దర్‌రెడ్డి, ఓఎస్‌డీ సురేమియా, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

వేములవాడ, మార్చి 12: పట్టణంలోని 21వ వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్ నరాల శేఖర్ సోమవారం భూమి పూజ చేశారు. ఇక్కడ కాలనీవాసులు బుస్స దశరథం, తుపుకారి అచ్చయ్య, తుపుకారి శ్రీనివాస్, ఒడ్యాల వేణు, బుస్స బుచ్చిబాబు, దురిశెటి నాగరాజు, శ్రీనివాస్, రవీందర్, అంజయ్య ఉన్నారు.

రోడ్డెక్కిన నేతన్నలు

- వస్త్ర పరిశ్రమకు ఆర్డర్లు ఇచ్చి.. ఉపాధి కల్పించండి..
- సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన
- పలువురు నాయకుల అరెస్ట్

సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న నేత కార్మికులు

రాజన్న సిరిసిల్ల, మార్చి 11 (నమస్తే తెలంగాణ): వస్త్ర పరిశ్రమకు ఆర్డర్లు ఇచ్చి తమకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ నేతన్నలు రోడ్డెక్కారు. బతుకమ్మ చీరెల ఆర్డర్లు ఇవ్వకుండా, పెండింగ్ బకాయిలు ₹200 కోట్లు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆరోపిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మరమగ్గాల కార్మికులు పెద్దసంఖ్యలో సోమవారం నిరసన చేపట్టారు. ప్రభుత్వం జూనియర్ కళాశాల మైదానం నుంచి ర్యాలీగా వచ్చి అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. వస్త్ర పరిశ్రమకు రావాల్సిన బకాయిలు విడుదల చేయకుండా, బతుకమ్మ చీరెల ఆర్డర్లు ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ట్రాఫిక్‌జామ్ కావడంతో సీఐటీయూ నాయకులు కోడం రమణ, మూషం రమేశ్, ఎలిగేటి రాజశేఖర్‌ను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తమ నేతలను విడుదల చేయాలంటూ నేతన్నలు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. కొద్దిసేపటి తర్వాత పోలీసులు వారిని బెయిల్‌పై వదిలిపెట్టారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

కార్మికులు ఆకలిచావులు, ఆత్మహత్యలకు పాల్పడితే అందుకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని వపర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేశ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 14నుంచి నిరహర దీక్ష చేపడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేశ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్, యూనియన్ నాయకులు గొండు రమేశ్, నక్క దేవదాస్, సిరిమల్ల సత్యం, ఉడత రవి, కిషన్, మోర తిరుపతి, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

'కదనభేరి'కి కదిలిరండి

- బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు
- పార్టీ శ్రేణులతో సమావేశం

వేములవాడ: పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ, మార్చి 12: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో మంగళవారం నిర్వహించే కదనభేరి సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో కదిలిరావాలని వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పిలుపునిచ్చారు. సోమవారం వేములవాడలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీలో తమ గలం వినిపించాలంటే.. కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సభకు ప్రతి మండలం నుంచి పెద్దఎత్తున ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తరలిరావాలన్నారు. సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్‌సింగ్, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, న్యాలకొండ రాఘవరెడ్డి, బండ నర్సయ్య, రామతీర్థపు రాజు, గడ్డం హన్మాండ్లు, మండలాధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, మల్యాల దేవయ్య, గోస్కుల రవి, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, జడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, కౌన్సిలర్లు విజయ్, గోలి మహేశ్, జోగిని శంకర్, గ్రామశాఖ అధ్యక్షుడు కమలాకర్, నాయకులు భాస్కర్‌రావు, మహేశ్, ఆర్‌సీరావు, కమలాకర్‌రెడ్డి, బూర బాబు, మహేశ్‌రెడ్డి, నరాల దేవేందర్, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, సత్యనారాయణ రెడ్డి, సుంకపాక రాజు, అరుణ్, సాయి ఉన్నారు.

ముస్తాబాద్/వేములవాడ రూరల్/ సిరిసిల్ల రూరల్/ఎల్లారెడ్డిపేట/సిరిసిల్ల టౌన్, మార్చి 11: కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో మంగళవారం నిర్వహించే కదనభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడి పిలుపునిచ్చారు. సోమవారం వారు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, బీఆర్ఎస్ నేతలు మెంగాని మనోహర్, అన్వర్, సడిమేల ఎల్లం, కంచం నర్సింహులు పాల్గొన్నారు.

- వేములవాడ మండల మారుపాక శివారులో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కదనభేరికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని జడ్పీటీసీ మ్యాకల రవి పిలుపునిచ్చారు. ఇక్కడ ఎంపీటీసీ ఆర్‌సీరావు, రాజేశం, మల్లేశం, శ్రీనివాస్ గౌడ్, పరశురాం, కిషన్, బాబు, లక్ష్మారెడ్డి, బాల రాజు, పరశురాం, తదితరులు ఉన్నారు.
- తంగళ్లపల్లి మండలం నుంచి సభకు భారీ జన సమీకరణ చేసినట్లు మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీపీ పడిగెల మానస పిలుపునిచ్చారు. 40బస్సులు, 50 ఇతర వాహనాల్లో 2,500మందితో సభకు తరలివెళ్తున్నట్లు చెప్పారు.
- ఎల్లారెడ్డిపేట మండలం జడ్పీటీసీ కార్యాలయ ఆవరణలో కదనభేరికి సంబంధించిన పోస్టర్‌ను జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఎంపీపీ పిల్లి రేణుక ఆవిష్కరించారు. సభను విజయవంతం చేసేందుకు అన్ని గ్రామాల నుంచి తరలివెళ్లనున్నట్లు తెలిపారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, నాయకులు సుధాకర్‌రావు, పిల్లి కిషన్, రవీందర్, శ్రీనివాస్, శంకర్, తిరుపతి, రాజు, నాగరాజు ఉన్నారు.
- కరీంనగర్‌లో నిర్వహించే కదనభేరి బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ హాజరుకాబోతున్న ఈ సభకు జిల్లా నుంచి 30వేల మంది హాజరవుతారని తెలిపారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్